పవర్ లిఫ్టింగ్ సభ్యులుగా పద్మరాజు, వెంకటరమణ

ప్రజాశక్తి-అమాపురం

రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులుగా ఎనుముల కృష్ణ పద్మరాజు, దొమ్మేటి వెంకటరమణలు నియమితులయ్యారు. ఈ నెల 11న జరిగిన నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికల్లో కోనసీమ జిల్లా నుండి కృష్ణ పద్మరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను, దొమ్మేటి వెంకట రమణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాను ఎంపికైనట్లు రాష్ట్ర కార్యవర్గం నుండి అధికారిక ధ్రువీకరణ పత్రాలను అందుకున్నట్లు సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్న నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు సంవత్సరాల కాల పరిమితి వరకు కొనసాగే ఈ పదవిలో పద్మరాజు, దొమ్మేటి వెంకటరమణ లు కొనసాగుతారు. ఎన్.కృష్ణమూర్తి, జి.చంద్రశేఖర్, ఎం.సముద్రం, వి.నరేష్, గుబ్బల గణేష్ బాబు, శ్రీనివాసరావు, కత్తుల శ్రీనివాసరావు, గుబ్బల రాజు, దవులూరి నాగేశ్వరరావు, జోసెఫ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు లు వారికి అభినందనలు తెలిపారు.

కాలుష్యం కోరల్లో కోనసీమ..!

- భూగర్భ జలాలు ఉప్పు మయం
- అక్రమ ఆక్వా సాగుతో కలుషితం
- ఇకపై తాగునీరు దొరకడం కష్టమే..!

ప్రజాశక్తి-రాజోలు

అణువణువూ ప్రకృతి రమణీయత, గలగలా పారే గోదావరి హొయలు, పంట కాల్వలు, కొబ్బరి తోటలు, పచ్చని తివాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమకు పైకి పచ్చగా కనిపిస్తున్నా భూమి లోపల నుంచి ముప్పు ముంచుకొస్తోంది. ఆక్వా సాగు, చమురు సంస్థల సహజ సంపద వెలికితీత కార్యకలాపాలు, సముద్ర, గోదావరి తీరాల్లో ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు పాడై జలవనరులు తగ్గిపోతున్నాయి. ఇప్పుడవి ఉప్పుమయం అవుతున్నాయి. ఫలితంగా చుట్టూ నీరున్నా తాగేందుకు పనికి రావడం లేదు.

కోనసీమ 1550.60 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సుమారు 175 గ్రామాలతో ఉంది. ఇక్కడ సాగర తీరం వెంట దాదాపు 55 గ్రామాలున్నాయి. ఒకప్పుడు ఏ గ్రామం వెళ్లినా అక్కడ బావుల్లో చల్లని కమ్మని తాగునీరు దొరికేది. ఊరుమ్మడి చెరువులు, బావుల్లోనూ ఆరోగ్యపరమైన తాగు నీరు వచ్చేది. ఇప్పుడు మానవ తప్పిదాల కారణంగా రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు, పి.గన్నవరం, అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం, అయినవిల్లి మండలాల్లోని సుమారు 130 గ్రామాలు ఉప్పునీటి బారిన పడ్డాయి.

కాలుష్యం కారకులపై చర్యలు తీసుకోవాలి

స్వచ్ఛమైన భూగర్భ జలాలు కలుషితం అవ్వటానికి కారణమైనా వారందరిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తీరం వెంబడి చెరువులు, ఇసుక రవాణా చేస్తున్నారని ప్రజా సంఘాలు పదే పదే మొర పెట్టుకున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాను. నా ఫిర్యాదును పరిశీలించిన కమిటీ నివేదిక సమర్పించింది. ప్రకృతి వనరులను కలుషితం చేస్తూ భావితరాలకు అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

- యనముల వెంకటపతి రాజు, ఎన్ఆర్ఐ.

ఒకప్పుడు 10 అడుగుల లోతు మట్టి తవ్వితే తాగునీరు ఉబికి వచ్చేది. ఇప్పుడదే లోతులో ఉప్పునీరు వస్తుంది. ఇప్పటికే కోనసీమలో సుమారు 75 గ్రామాల వరకూ ఉప్పునీటి కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. 1550.60 చదరపు కిలోమీటర్లలో దాదాపుగా 890 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణానికి ముప్పు వాటిల్లిందని పర్యావరణ కాలుష్యంపై పరిశోధనలు చేసిన రసాయన శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

అక్రమ ఆక్వా సాగుతో...!

ఒకప్పుడు సముద్రం, గోదావరి తీరాలకు పది కిలోమీటర్ల వరకూ పంట పొలాలు ఉంటే ఇప్పుడు వాటిని ఆక్వా చెరువులుగా మార్చేశారు. రాజోలు మండలంలోని చింతలపల్లి మధ్యలోనే రొయ్యల చెరువులు విస్తరించాయి. కోనసీమవ్యాప్తంగా సుమారు 42 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగు తుందని అంచనా. వాటిలో 90 శాతం చెరువులకు అనుమతులు లేనప్పటికీ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. పైగా ఆక్వా సాగు మొత్తం రసాయనాల మీదనే నడుస్తోంది. ఇటీవల కాలంలో ఇది మరీ పెరిగింది. అయితే వాటి వినియోగం వల్ల బాహ్య భూముల్లోనూ ప్రభావం చూపుతుంది. ఎండోసల్ఫాన్, నివాన్, పార్మిలిన్, అయోడిన్ వంటి రసాయన ఎరువుల వినియోగంతో ఇబ్బందులు వస్తున్నాయి. ఫలితంగా సముద్రతీర ప్రాంతాల్లో 130 గ్రామాల్లో తాగునీటి బావులు ఉప్పునీటి భూతాల య్యాయని గ్రామస్తులు చెబుతున్నారు.

ఉప్పు మయం అయిన భూగర్భ జలాలు

కోనసీమలో 15 ఏళ్లక్రితం సముద్రతీరం వెంట ఉన్న గ్రామాల్లోని బావుల్లో మంచినీరు లభించేది. ఇప్పుడు తీరానికి 15 నుంచి 25 కిలోమీటర్ల దూరాల్లో ఉన్న గ్రామాల్లోని భూగర్భ జలాలు ఉప్పునీటి వనరులుగా మారిపోయాయి. మరో ఐదేళ్లలో ఈస్థాయి 25 నుంచి 30 కిలోమీటర్ల వరకూ పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక్కడ 15 ఏళ్ల కాలాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే కేవలం సముద్ర, గోదావరి తీరాల్లో 12 మండలాల్లో దాదాపు సుమారు 20 వేల ఎకరాల వరకూ ఉప్పు ప్రభావంతో చౌడుబావులు పడ్డాయని తెలుస్తోంది.

ఆక్వా కారణంగా మోడు బారిన కొబ్బరి చెట్లు

లీటరు తాగునీటిలో 1500 మిల్లీ గ్రాముల కంటే లవణ సాంద్రత ఎక్కువైతే ఆనీరు ఉప్పుగా ఉంటుంది. అదే 2000 మిల్లీ గ్రాముల కంటే ఎక్కువ లవణ సాంద్రత ఉంటే ఆ నీరు వినియోగానికి పనికిరాకుండా పోతోంది. అదే 3 వేల మిల్లీగ్రాముల కంటే లవణ సాంద్రత ఎక్కువ అయితే ఆ భూములు చౌడుబారిన పడతాయని నీటి పరిశోధకులు తెలిపారు. ప్రస్తుతం కోనసీమలో లవణాల సాంద్రత 2,500 మిల్లీ గ్రాములు ఉంటుందని అంచనా.

జల్లెడగా మారిన 275 గ్రామాలు

కోనసీమలోని సుమారు 275 గ్రామాల్లో వివిధ చమురు సంస్థలు తమ అన్వేషణలు, కార్యకలాపాల పేరుతో ఇక్కడి భూములు అపార లోతుకు వెళ్లి భూమిని జల్లెడ పడుతున్నాయి. గతంలో చేశాయి కూడా. సాధారణంగా సహజ వనరులను వెలికి తీసిన తర్వాత భూములోకి వేరే ద్రవంతో నింపాలి. దీంతో అక్కడ శూన్యం ఏర్పడదు. ఇటీవల కాలంలో వెలికితీత ముగియగానే ఆ భూగర్భంలోని ప్రాంతాన్ని ఖాళీగానే వదిలేస్తున్నారు. దీంతో భూమికి కొద్దిపాటి అడుగుల లోతులో ఉండే మంచినీటి పొరలు దెబ్బతింటున్నాయి. ఎప్పుడైతే మంచినీటి పొరలు దెబ్బతింటున్నాయో అప్పుడు ఆ పొరల్లోకి ఉప్పునీరు ఉబుకుతూ వస్తోంది. తద్వారా భూములన్నీ చవుడుబారుతున్నాయి. కొనసాగితే భూ, జల కాలుష్యం మితిమీరి కోనసీమ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాద సూచికలు కనిపి స్తున్నాయని ప్రస్తుతం కోనసీమ భూగర్భ జలాలపై పరిశోధనలు చేస్తున్న రాజోలు మండలానికి చెందిన రసాయనిక నిపుణులు ఎం.దుర్గా ప్రసాద్ తెలుపుతున్నారు.

ఇసుక తిన్నెలు తరలి పోవడంతో...!

పూర్తిగా ఇసుకతో నిండిన సముద్రతీర ప్రాంతం మనకే సొంతం. గోదావరి లంకల్లో గరుకు ఇసుక తిన్నెల వన్నె క్రమక్రమంగా తగ్గిపోతుంది. కొందరు అక్రమార్కులు తీరంలోని ఇసుకను తవ్వుకు పోతున్నారు. రోజూ జిల్లా మొత్తం మీద వెయ్యి ట్రాక్టర్లకు తక్కువ కాకుండా ఇసుకను తరలిస్తూ తీరానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ కారణంగా భూగర్భ జలాలను కాపాడే ఇసుక తరిగిపోతుంది. ఆ ప్రాంతాల్లోకి ఉప్పునీరు చొచ్చుకుపోతుంది. సముద్ర తీరంలో సుమారు 50 మీటర్ల ఎత్తు ఉన్న ఇసుక తిన్నెలు అక్రమ తవ్వకాలతో 60 మీటర్ల లోతు పారుతున్నాయి. తాగునీటి వనరులు ఉప్పుగా మారుతున్నాయి.

రైతులకు చెక్కు అందజేస్తున్న మంత్రి మనోహర్

రైతులకు ధాన్యం బకాయిల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు ధాన్యం సొమ్ములు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో గత రబీ సీజన్లో రైతుల ధాన్యం బకాయిల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 10,450 మంది రైతులకు రూ.191.84 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేశారు. దీనిలో కోనసీమ జిల్లాకు సంబంధించి 8,829 రైతులకు సంబంధించి రూ.154.63 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ రైతులకు భరోసా కల్పించాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం నిబద్ధత అంకితభావంతో పలు సంస్కరణలను తీసుకుని వస్తోందని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.2,350 నిర్దేశించినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులు అర్హులందరికీ అందించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1312 కిలోమీటర్ల కాలువల్లో పూడికతీతకు తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ జి.వీరపాండ్యన్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఎంఎల్ఎలు ఎ.ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, వేగుళ్ల జోగేశ్వరరావు, దేవ వరప్రసాద్, బండారు సత్యానందరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'నీకు తెలుసా'పై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి-అమలాపురం

ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆదేశాల మేరకు నీకు తెలుసా ఇంటెన్సివ్ ఫైడ్ ప్రచార అవగాహన సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేసినట్టు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించుకోవాలని ఒకవేళ హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ అయితే ఎఆర్‌టి మం దులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జీవిత కాలం ఉచితంగా అందిస్తారని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్‌పై సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1097 ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డిసిహెచ్ఎస్ కార్తీక్ రెడ్డి, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డాక్టర్ సిహెచ్‌వి.భరత లక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రావులపాలెంలో మంగళవారం సత్యసాయి సేవా కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు మన్యం వర్ధన్‌రావు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆయుర్వేద వైద్య సేవా శిబిరం, స్త్రీల వ్యాధుల వైద్య సేవా శిబిరం, సాయంత్రం 4 గంటల నుండి 6-00 గంటల వరకు నరములు, మెదడు వ్యాధుల వైద్య సేవాశిబిరం నిర్వహించనుననట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

లోకేష్‌ను కలిసిన శ్రీనివాస్

లోకేష్‌ను కలిసిన శ్రీనివాస్

ప్రజాశక్తి-రాజోలు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను సోమవారం ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాజోలు నియోజకవర్గ పరిస్థితులను లోకేష్‌కు వివరించినట్లు శ్రీనివాస్ తెలిపారు. రాజోలు నియోజకవర్గ అభివద్ధికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

కార్టూ'నిజం'



సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు

జిల్లావ్యాప్తంగా పలుచోట్ల సోమవారం పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కపిలేశ్వరపురం 19 గ్రామ పంచాయతీల పరిధిలోని సర్పంచులకు కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ కొండలరావు, టిఒటిలు రామకృష్ణ, నరసింహారావు, వెంకటేశులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. బి.అనిత, దాసరి కృష్ణాజీ, వీధి సత్యనారాయణ, జెడ్‌పిటిసి గెద్దం సంపదరావు, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కడిమి

మామిడి కుదురులో శిక్షణ తరగతులు

రామచంద్రపురంలో శిక్షణను ప్రారంభిస్తున్న ఎంపిపి భవాని

ఆలమూరులో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచులు

చిన్నవరాజు, ఎంపిడిఒ కెవి ప్రసాద్, ఎఒ, ఎంఎల్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

ఆలమూరు మండలంల 18 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ మేరీ రోజ్, ఎఒ రామ్ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఎంపిడిఒ శ్రీరామచంద్రమూర్తి, ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు పాల్గొన్నారు.

మామిడికుదురు ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఎంపిపి కుసుమ వనజ కుమారి అధ్యక్షతన శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఎఒ కారుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-అమలాపురం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సంస్కతీ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు కె.శంకర్, కె.రుత్విక్ తెలిపారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ పాఠశాలల్లో వ్యాసరచన డ్రాయింగ్ పాటలు తదితర కాంపిటీషన్స్ నిర్వహించామన్నారు. మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్, కొంకాపల్లి మున్సిపల్ హైస్కూల్, జెడ్‌పి బాయ్స్ అండ్ గర్ల్స్ స్కూల్, పేరూరు పాఠశాలల్లో సోమవారం పోటీలు నిర్వహించామని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. విజేతలకు ఈ నెల 18న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్స్ వసంతి, శశి, నాయకులు రుత్విక్, దిలీప్, జాషువా, సంతోష్, సాయి పాల్గొన్నారు.

50 మంది రైతులకు బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతులను పంపుతున్న తహశీల్దారు

మండలానికి చెందిన రైతులకు ధాన్యం కొనుగోలు చెక్కుల పంపిణీకి వెళ్లేందుకు బస్సు ఏర్పాటు చేసినట్టు తహశీల్దారు జె.వెంకటేశ్వరి తెలిపారు. అమలాపురం కలెక్టరేట్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఇరుసుమండ, మొసలపల్లి, వక్కలంక, పుల్లేటికుర్రు గ్రామాలకు చెందిన 50 మంది రైతులకు ఈ బస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి సిహెచ్‌డి.విజయ్ కుమార్, ఆర్ఐ ఎండి.ఇబ్రహీం, విఆర్ఒ నాగేంద్ర కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మారుమూల ప్రాంతాలకు సైతం తాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగా భవాని సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్లో సోమవారం ఎంపిపి గంగాభవాని అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖల పని తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ నానాజీ రావు జల జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల గురించి వివరించారు. అయినాపురం సర్పంచ్ మోకా రామారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, ఇంటింటికీ పైపు లైనులు వేసి ప్రారంభోత్సవం చేసి 8 నెలలు గడిచినా పైపు లైన్ ద్వారా చుక్క నీరు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిటిసి సభ్యుడు మట్టపర్తి సురేష్ మాట్లాడుతూ పెదమెట్లంకలో ట్యాంక్ నిర్మించినా పైపు లైన్ వేయకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ కుమార్, ఎంఇఒ రమణశ్రీ, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ వేణు, పిహెచ్‌సి వైద్యాధికారి మకుంద, విద్యుత్ శాఖ ఎఇ శివాజీ, పిఆర్ డిఇ శ్రీనివాస్ ఆయా శాఖ ప్రగతిని వివరించారు. జెడ్‌పిటిసి కుడిపూడి శివశంకర రావు, ఎంపడిఒ కెవి.నరసింహారావు, తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

మండల సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అమలాపురం

రామచంద్రాపురం సబ్ స్టేషన్‌లో పరికరాల మార్పులో భాగంగా మంగళవారం ముమ్మిడివరం, కొత్తపేట, అమలాపురం, రాజోలు చుట్టుపక్కల ఏరియాల్లో ఉదయం 7 గంటల నుండి 9 గంటల మధ్యలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఇఇ ఖాజా రహంతుల్లా, రామచంద్రవురం ఇఇ విజయానంద్, అమలాపురం ఇఇ రవి కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

ప్రజా సమస్యలపై 181 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. వేదికలో సుమారుగా 181 అర్జీలను జిల్లా కలెక్టర్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి గడువు లోగా పరిష్కరించాలని సూచించారు. ఒకసారి సమర్పించిన అర్జీలు పునరావతం కాకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

టీచర్ల అసంబద్ధ సర్దుబాటుపై నిరసన

ప్రజాశక్తి- ఆలమూరు, ఆత్రేయపురం



ఆలమూరులో వినతిపత్రం ఇస్తున్న నేతలు

ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు సంబంధించి అసంబద్ధ విధానాలను ప్రవేశ పెట్టడంపై ఫ్యాప్టో నిరసన తెలిపారు. సోమవారం ఆలమూరు మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులకు ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంబద్ధ విధానాలను తొలగించాలని, జిఒ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు అద్దరి శ్రీనివాసరావు, జె.మనోజ్ కుమార్, పి.మూర్తి, పిఆర్‌టియు నాయకులు జి.వీరబ్రహ్మం, ఎస్‌టియు నాయకులు వాసా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం మండలంలో ఫ్యాప్టో నాయకులు టి.రామకృష్ణ ఆధ్వర్యాన ఎంఇఒ పి.వరప్రసాదరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, సుధాకర బాబు, జి.మాణిక్యాలరావు, ఎం.దొరబాబు, వై.వెంకట్రాజు, ఎస్‌విఎవిఎన్ఎస్.ప్రసాద్, టి.శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో అబ్బులుకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - ఆలమూరు

రాజమండ్రిలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో మండలంలోని కలవచర్లకు చెందిన తాతపూడి అబ్బులు సీనియర్స్ క్రియేటివ్ ఫామ్ వెపన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. దీంతో విజేత అబ్బులు ఆయనను గ్రాండ్ మాస్టర్ బికె రత్నం, ఎం.గణేష్, ఎం.వెంకటగిరి ఎం.భవాని శంకర్, వై.అంజనీ కుమార్ అభినందించారు.

ఘనంగా రంగనాగ్ పుట్టిన రోజు

ప్రజాశక్తి-అయినవిల్లి

మాజీ హోమ్ మంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్(బాబి) పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కాపు నాయకులు రైతు నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ గజమాలతో ఆయనను సత్కరించారు. కేక్ కట్ చేయించారు. భారీ బాణసంచా, గరగలు, కాంతార వేషధారణ నృత్యాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



రంగనాగ్ పుట్టినరోజు వేడుకలు

ఈ కార్యక్రమంలో గంగుమళ్ల శ్రీనివాస్,ఆకుల ఈశ్వరరావు, కాకిలేటి దుర్గారావు, అబ్బిరెడ్డి మూర్తి, వల్లభరెడ్డి వాసు, అబ్బిరెడ్డి రమేష్, గారపాటి బాలాజీ, గుర్రాల రమేష్, వింటి దిలీప్, మండపాక కాశీ, పల్నాటి మణి పాల్గొన్నారు.

సమాజానికి భరోసాగా నిలవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

సభ్యులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యనారాయణ

జర్నలిస్టులు సమాజానికి భరోసాగా నిలచి బాధ్యతతో పనిచేయాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరంలో క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం అంబాజీపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎంఎల్ఎను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన సత్కరించి అభినందించారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.3,100 నగదును స్వాధీనం చేసు కున్నట్లు ఎస్ఐ శివనాగు తెలిపారు. అలాగే మండలం లోని తాళ్లూరు గ్రామంలో జాతీయ రహదారిపై నిబంధ ధనలకు విరుద్ధంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని నుంచి 15 మద్యం బాటిల్స్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో ఒక వ్యక్తికి జైలు శిక్ష, ముగ్గురికి జరిమానా పడినట్లు ఎస్ఐ శోభన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై పట్టుబడిన వ్యక్తులను కాకినాడ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా, ముద్దాయిలకు శిక్ష విధించి నిందితుల్లో ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, ముగ్గురికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారున జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. సోమవారం హైవే సిబ్బంది జాతీయ రహదారిపై మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగ్గంపేట వైపు వెళ్తున్న వ్యాన్ డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్ వేశాడు. దీంతో ఆ వెనకాల వస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. ఆ కారును ఆ వెనకాల వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దాపురం గ్రామానికి చెందిన బయలుపాటి సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ప్రజాశక్తి - కడియం

కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.రమణ సిబ్బందితో కలిసి జేగురుపాడులో దాడులు నిర్వహించారు. సారా విక్రయిస్తున్న జనిపల్లి పద్మావతీదేవిని సోమవారం అరెస్టు చేశామని సిఐ తెలిపారు. ఆమె వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రిమాండ్‌కు తరలించామన్నారు.

49 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - గోకవరం

మద్యం బెల్టుషాపులపై దాడి చేసి 49 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. గోకవరం శివారున అక్రమంగా మద్యం అమ్ముతున్న సోసపల్లి సీతారామరాజుని ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 48 క్వార్టర్ బాటిళ్లు, ఒక రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

క్రీడలతో మానసిక వికాసం

ప్రజాశక్తి - పెద్దాపురం

క్రీడల ద్వారా శారీరక శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక నవోదయ విద్యాలయంలో 3 రోజులపాటు జరిగే రీజనల్ కబడ్డీ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు,పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటుగా వారిని ఉన్నత స్థితికి చేర్చడంలో నవోదయ విద్యాలయాల పాత్ర ప్రముఖమైందన్నారు. రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఏ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ రామకృష్ణయ్య మాట్లాడుతూ నవోదయ రీజియన్ పరిధిలోని వివిధ రాష్ట్రాల్లోని నవోదయ విద్యాలయాల నుంచి సుమారు 550 మంది క్రీడాకారులు ఈ కబడ్డీ మీట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డి.వరకుమారయ్య, పిఇటి ఆర్.సత్యనారాయణ, వి.జగన్మోహన్‌రావు, కె.సుధీర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - కాకినాడ

పింఛన్ల పంపిణీలో అలసత్వంపై కలెక్టర్ కలెక్టర్ షాన్ మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో పంచాయ తీరాజ్, జడ్‌పి, గ్రామీణ అభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆగస్టు నెల తొలి రోజు 95 శాతం మేర పంపిణీ పూర్తయిందన్నారు. పింఛన్ల పంపిణీ అలసత్వం వహించిన సిబ్బంది తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి రోజే పింఛన్ల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని అలసత్వం వహించిన 20 మంది సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలన్నారు. సరైన వివరణ ఇవ్వని సిబ్బందిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

ప్రజాశక్తి - కాకినాడ, గండేపల్లి

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కె.కిషోర్ మాట్లాడుతూ రంగనాథన్ జయంతిని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుంద న్నారు. రంగనాథన్ భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, టి.వీర్రాజు, ఎవిఎస్.నాగేంద్ర కుమార్, వి.అరుణ, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. **గండేపల్లి** సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలోని ఇంజినీరింగ్ ఫార్మసీ, పాలిటెక్నిక్, బిజినెస్ స్కూల్ విభాగాల్లో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.నరేష్ కుమార్, డాక్టర్ సంజయ్‌కుమార్, ఎస్‌టిఎమ్ కుమార్, డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, పాకల్టీ మెంబర్స్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఆదిత్య యూనివర్సిటీలో జరిగిన గ్రంథ పాలకుల దినోత్సవంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ పాల్గొని రంగనాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగం అధికారి కె.అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు..

మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడిపై విచారణ

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి ప్రభుత్వ పాలనలో నగర పాలక సంస్థ సొమ్మును దోచుకున్న మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భావనను ఆయన కలిసి 2019 నుంచి 2024 వరకూ మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నగర పాలక సంస్థ నిధులను ఏవిధంగా లూటీ చేశారో వివరిస్తూ ఆధారాలతో సహా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో నగర అభివృద్ధికి నాటి ఎంఎల్ఎ ద్వారంపూడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదన్నారు. నగర ప్రజల వివిధ రూపాల్లో కట్టిన సొమ్మును అభివృద్ధి పేరుతో ద్వారం పూడి దోచుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో చేసిన ప్రగతి పనులకు తిరిగి బిల్లులు చేయించుకుని కోట్ల రూపాయలు తన స్వంత ఖజానాకు తరలించుకుపోయారని ఆరోపించారు. జరిగిన అవినీతిపై విచారణ చేసి ప్రజల సొమ్మును తిరిగి రాబట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మళ్ల చిన్నా పాల్గొన్నారు.

విపత్తుల్లో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

విపత్తుల సమయంలో ఏవిధంగా స్పందించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సోమవారం స్థానిక హైస్కూల్లో విజయవాడ 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ మన్మోహన్‌సింగ్ యాదవ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి విపత్తులు, భూకంపాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఆశాలత, ఉపాధ్యాయులు కిషోర్, అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీమన్నారాయణ, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి మువ్వన్నెల జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు, హెచ్ఎం శ్రీదేవి, సింగం బుల్లయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - శంఖవరం

పాఠశాల అభివృద్ధికి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు కృషి చేయాలని ఎంఎల్ఏ వరుపుల సత్యప్రభ సూచించారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలకు నూతనంగా ఎంపికైన ఎస్ఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, సభ్యులు ఎంఎల్ఏ సత్యప్రభను టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు విద్యా కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని జనావాసాల మధ్య ఖాళీ స్థలాల్లో వర్షం, మురుగునీరు నిలిచిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఖాళీ స్థలాల యజమానులపై ఉందని కమిషనర్ భావన అన్నారు. సోమవారం పారిశుధ్య నిర్వహణ తనిఖీలో భాగంగా కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా 4, 9 సర్కిళ్లలోని ప్రయివేటు ఖాళీ స్థలాలను పరిశీలించారు. యాంటీ లార్వా యాక్టివిటీ చర్యల్లో భాగంగా డ్రోన్ స్ప్రే క్లీనింగ్ చేయించే ప్రతిపాదనపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం టిడ్కో గృహాల్లో పారిశుధ్య నిర్వహణ పనులు ఎలా జరుగుతున్నదీ పరిశీలించారు. అలాగే ఏటిమొగ పార్కు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆమె పరిశీలించారు. తాగునీటి సదుపాయం, భోజనం చేసేందుకు వచ్చేవారికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.

నరసింహ మూర్తి సేవలు మరువ లేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

విశ్రాంత ఉపాధ్యాయుడు బొగ్గవరపు నరసింహమూర్తి సేవలు మరువలేనివని పలువురు అన్నారు. సోమవారం స్థానిక యానపు సూర్యారావు భవనంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.అనంతరావు అధ్యక్షతన నరసింహమూర్తి వర్థంతి సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా సేవలందించడమే కాకుండా పలువురు విద్యార్థులకు ఫీజులు, పుస్తకాలకు ఆర్థిక సాయాన్ని అందించారని అన్నారు.తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి కృష్ణ, చల్లా విశ్వనాథం, డి.సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఆర్థిక సాయం పెంపు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇస్తున్న రూ.10 వేల సాయాన్ని కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంపుదల చేయనుందని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ తెలిపారు. సోమవారం మూలపేట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన అప్పులకు సంబంధించిన రికార్డులు కూడా కన్పించడం లేదన్నారు. కొన్ని రికార్డులను దహనం చేశారని, మరికొన్ని రికార్డులను కన్పించకుండా దాచేశారని విమర్శించారు. మాజీ సిఎం జగన్ చేసిన అప్పులకే ఏడాదికి రూ.78 వేల కోట్లను చెల్లించాల్సిన దుస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొందన్నారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే వేట నిషేధ సాయాన్ని మత్స్యకారులకు అందిస్తామని చెప్పారు. కొత్తగా ఇళ్ల స్థలాలతోపాటు, గృహ

మత్స్యకారులతో మాట్లాడుతున్న వర్మ

రుణాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. టిడిపి పాలనలో రూ.4.50 కోట్లతో మూలపేటలో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యం రక్షణతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి - కాకినాడ

జీవవైవిధ్య పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యమని జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జ్ విసి డాక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ అన్నారు. సోమవారం రాష్ట్ర జీవవైవిధ్య మండలి, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జెఎన్‌టియుకె సెనేట్ హాల్‌లో 6 నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వక్తృత్వం, డిబేట్, లఘు చిత్రాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 208 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

విలీన దస్త్రాలు స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

2017లో కాకినాడ కార్పొరేషన్ నుంచి వెనక్కి తీసుకువెళ్లిన తూరంగి, ఇంద్ర పాలెం, చీడిగ, రమణయ్యపేట, వాకలపూడి, వలసపాకల పంచాయతీ దస్త్రాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పౌరులు కలెక్టర్‌కు వినతిపత్రాలను అందించారు. గతంలో రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా కాకినాడ అర్బన్‌లోని 6 గ్రామ పంచాయతీ రికార్డులను ప్రభుత్వ గెజిట్ ద్వారా నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకుందన్నారు. అయితే అనంతరం

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న నేతలు

పంచాయతీలకు పాలకవర్గాలు లేకుండా పోయాయని అన్నారు. ఫలితంగా రూ.150 కోట్లను ఆయా పంచాయతీలు కోల్పోయాయని గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జరిగిన పరిణామాల నేపథ్యంలో గ్రామాలను నగర పాలక సంస్థలో విలీనం చేయాలని కోరారు. పౌర సౌకర్యాల రికార్డు మెయింటినెన్స్ కోసం తిరిగి నాటి రికార్డులను వెనక్కి తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిహెచ్. అజయ్‌కుమార్, జె.అప్పారావు, పి.రాజు, వి.చంద్రరావు, ఎం.రామ్మోహన్, ఎం.వెంకటరమణ, ఎస్.శ్రీను, ఎ.రామకృష్ణ, టి.రాజా, నాగేశ్వరావు, ఎడుకొండలు పాల్గొన్నారు.

అనంతరం సాంకేతిక సమస్యలతో 48 డివిజన్లకు పరిమితమైన 2022 ఆగస్టులో ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారి పాలనలో ఆయా పంచాయతీలు ఉన్నాయని, గత 13 ఏళ్లుగా ఆయా

ముమ్మరంగా కవాతు సాధన...

స్వాతంత్ర్య దినోత్సవంలో కవాతుకు సాధన చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - యానాం

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలయోగి క్రీడా ప్రాంగణంలో పోలీసులు కవాతు సాధన ముమ్మరంగా చేస్తున్నారు. ఎస్‌పి రాజశేఖరన్ ఆధ్వర్యంలో యానాం పోలీస్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోంగార్డ్, ఎన్‌సిసి క్యాడెట్స్, కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు సాధన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, మురుగదాస్, సూకరాజు, ప్రభాకర్ రావు, విశ్రాంత ఎస్ఐ కోన నరసింహమూర్తి పాల్గొన్నారు.

నేడు 'హర్ ఘర్ కా తిరంగా' ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా స్థానిక పురవీధుల్లో ర్యాలీ చేపట్టనున్నామని పరిపాలనాధికారి మునిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆపదమిత్ర వాలంటీర్లు, స్వయం సహాయక బృందం సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, ఆరోగ్యశాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ప్రజా అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, బ్రౌన్‌పేట, డో.నెం. 3-3-8లో చెక్కా శేషారావు అను నేను సామర్లకోటలో ది.07-08-2024వ తేదీన స్టేషన్ సెంటర్ దగ్గరలో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.N3183679 పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు అందజేయగలరు.

చెక్కా శేషారావు
S/o. చిన్న నాగరాజు, డో.నెం.3-3-8, బ్రౌన్‌పేట, సామర్లకోట - 533 440, కాకినాడ జిల్లా
సెల్: 8639033186

ఆర్డరు 5 రూలు 5 నోటీసు
మహారాజశ్రీ అలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 275/2023

Between:
రెడ్డి రామారావు ...వాది

AND

యు.వి.వి.మంజూష, W/o. భాస్కర్, 33 సం॥లు, హౌస్ వైఫ్, ఎస్.ఎస్.పి., ఇన్నీసుపేట, స్ట్రీట్ నెం. 440, డో.నెం. 138, రాజమహేంద్రవరం ...ప్రతివాది

పై ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసు పంపించినను Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తరువుల ప్రకారము తెలియజేయునది ఏమనగా, పై దావా ప్రతివాది హాజరు నిమిత్తం ది. 13-9-2024వ తేదీన వాయిదా వేసినారు. సదరు వాయిదాకు ప్రతివాది స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని సంజాయిషీ తెలియపరచవలెను. లేనిచో వర్గ్ తీర్మానము కాబడునని యుండుమూలముగా తెలియజేయడమైనది.

(By Order of Court)
S.V.V.S.N.MURTHY
అలమూరు Advocate & Notary
ది.12-8-2024 Alamuru, Cell: 9490353522

మహారాజ శ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
O.S. No. 99 / 2023

Between:
Yalla Surya Kumari ....వాది

And

Sanda Sandhya ....ప్రతివాది

To
Sanda Sandhya,
D/o. Bhoomaiah,
H.No. 896, Hari Om Building,
Road No. 1, MIG 2, Phase 2, 2nd Floor,
Kukatpally Housing Board Colony,
Kukatpally, presently residing at Kakinada

ఈపై నెంబర్ దావాను వాది మీ పై ఇంజక్షన్ ఉత్తర్వులు నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్సు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా 21-08-2024వ తేదీ అయి ఉన్నది. కావున మీరు కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకోవలెను, అట్లు కాని యెడల మీ పరోక్షముంద తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
ముమ్మిడివరం. అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.10-08-2024 9440041751, 9440528135

వేలం నోటీసు
మహారాజశ్రీ అలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 57/2019
ఒ.ఎస్. నెం. 353/2017

నార్గంద నాగమణి, భర్త: త్రుక్కరరావు, వయస్సు 63 సం॥లు, డోర్ నెం. 4-578, ఒమ్మంగి గ్రామం, ప్రత్తిపాడు జె.సి.జె.సి. -పిటిషనర్/ డి.హెచ్.ఆర్
మరియు
యాళ్ల దుర్గా సురేష్, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 30 సం॥లు, డోర్ నెం. 3-21, కపిలేశ్వరపురం రోడ్, అంగర గ్రామం, అలమూరు జె.సి.జె.సి. -రెస్పాండెంట్/ జె.డి.ఆర్.

డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై డిహెచ్‌ఆర్ షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు పై పిటిషన్ దాఖలు చేసినందున పై కోర్టు వారు షెడ్యూలు ఆస్తిని ది. 13-09-2024 తేదీన వేలం వేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై కోర్టులో వేలం పైన తెలిపిన తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లు లగాయితు జరుపబడును. కావున ఆసక్తి గలవారు పై తేదీన కోర్టులో వేలం పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు కోర్టు నజరత్ వారి వద్ద గాని, క్రింది అడ్వకేట్ గారి వద్ద గాని సంప్రదించవచ్చును.

డి.హెచ్.ఆర్. వాల్యూ: రూ. 50,000/-లు
అప్‌సెట్ వాల్యూ: రూ. 59,000/-లు
ఎస్.ఆర్.ఓ. వాల్యూ: రూ. 35,400/-లు

SCHEDULE

Dr. B.R.A. Konaseema District (East Godavari), Alamuru S.R.O., Kapileswarapuram Mandal, Angara Village, the site an extent of Sq. 59 yards near the house bearing D.No. 3-21 in R.S. No. 216/1 in the following items.

Item No.1:
EAST: 21.5 feet the 2nd item & the wall of Balusu Bapanna. SOUTH: 22 feet the wall of Anagar Nookaraju. WEST: 22.3 feet the common lane. NORTH: 22 feet the house of Angara Venkanna. Within the above boundaries Sq. 54 yards site.

Item No.2:
EAST: 11.8 feet the wall of Nekkanti Sitaramayya. SOUTH: 4 feet the wall of Balusu Bapanna. WEST: 11.8 feet the 1st Item. NORTH: 2.6 feet the wall of Angara Venkanna. Within the above boundaries Sq. 5 yards site.

The two items aggregating Sq. 59 yards and therein the Jdr's undivided half share of Sq. 29 1/2 yards site.

S.V.V.S.N.MURTHY
అలమూరు Advocate & Notary
ది.12-8-2024 Alamuru, Cell: 9490353522

IN THE COURT OF THE DISTRICT MUNSIF - PONNERI
I.A. 8 / 2022, I.A. 7 / 2022,
I.A. 6 / 2022
IN O.S.244 / 2012

Govindaraj & others
... Petitioners / Plaintiffs

Vs.
P.G. Narayanan & others
...Respondents /Defendants

To:
R-4 Mr. ValluriVeerajaju Chowdri S/o.Valluri Chinna Sathyaraju, Mandapet village & Mandalam EastGodavariDistrict, AndhraPradesh.

NOTICE

Take notice that the above petitioners / plaintiffs filed O.S. 244/2012 for Declaration, Mandatory and permanent injunction against you and I.A. 6 / 2022 , I.A. 7 / 2022 and I.A. 8 / 2022 filed for amendment of the plaint in the pending suit, the above application came up for the hearing date 21.08.2024 . You should appear in person or through counsel at 10.30 A.M before the above said court failing which the matter will be decided in your absence.

N.R.GOPAALAN
Advocate for petitioners / plaintiffs

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 24 / 2024

Between:
Peta Krishnarjuna Rao, S/o. Nookayya Dasu, aged 45 yrs, Police Constable, D.No. 4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal,
(In the matter of minor, (1) **Peta Sai Sanjana**, D/o. Krishnarjuna Rao, aged 11 yrs., Student, D.No.4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal, (2) **Peta Roshini**, D/o. D/o. Krishnarjuna Rao, aged 7 yrs., Student, D.No.4-104, Near Little Birds School, Ganganapalli Panchayat, Kakinada Rural Mandal, being minors rep. by father natural guardian Peta Krishnarjuna Rao)
...Petitioners

and

Nil ...Resondent

పై నెంబరు కేసులో పిట్యూషన్ దాఖలు ఆస్తిలో మైనర్లకు గల హక్కులతో ఆస్తిని అమ్ముటకు గార్డియన్ పర్మిషన్ కొరకు పిటిషనర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరము ఉన్నచో ది.20-08-2024 తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరం తెలియపరచవలెను.

SCHEDULE: Kakinada District, Kakinada Rural, Kakinada Sub-Registry, Ganganapalli Village and Panchayat, Daba house and site, S.No.124 to an extent of 150 sq.yards, is situated within the following boundaries:

East: 12' Road, West: House of Mani Pratap Singh, North: 12' Road, South: House of Vaddadi Varalakshmi, with all easementary rights etc. (By order of the Court)

PILLI SRINIVAS GOUD
A.V.Ch.S.MURTHY
N.SANJEEV KUMAR, Advocates
Elwinpeta, Kakinada, Cell: 9848338335

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 34 / 2024
(In the matter of custody of the minor and property belong to **Marni Mokshita**, D/o. Marni Veera Venkata Satyanarayana Murthy, aged 6 years., R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, East Godavari District)

Between:
Marni Padma Sujatha, W/o. Marni Veera Venkata Satyanarayana Murthy, R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, E.G. Dist. ...Petitioner

and

Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తె అయిన **Marni Mokshita** మైనరు అయినందున పిటిషనర్ Marni Padma Sujatha గార్డియన్‌గా ఉండుటకు మరియు మైనరు యొక్క పరుపు మరియు ఆమె ఆస్తుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినారు. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తి విక్రయం గురించి పిటిషన్‌పై ఏవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల ది.20-08-2024 తేదీ పైన తెలిపిన కోర్టు ఉ॥ 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను.

SCHEDULE: Erstwhile East Godavari District, present Kakinada District, Biccavolu Sub-Registry, Pedapudi Mandal, Chinthapalli Gram Panchayat, Chintapalli Village zeroyathi wet land situated in R.S. No.50/1 to an extent of Ac.1.46 cents out of which the western side an extent of Ac.1.20 cents of land bounded by:

East: Land of Medapati Srinu, West: Item No.1 in this property to some extent and the land in S.No.47/3 to some extent, North: Canal Bund and Road, South: Item No.1 to some extent and Item No.4 to some extent.

Within the above boundaries the landed property to an extent of Ac.1.20 cents with all easementary rights, common ways and water sources etc. (By order of the Court)

MANDA RAJA EDDY,
T.VENKATA REDDY Advocates
Sri Nilayam, Mandavari Street, Gollalamamidada, Cell: 9441149822

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
KAKINADA
H.M.O.P. No.516/2022

Between:
Karri Suryavathi ...Petitioner
and
Karri Veerababu ...Respondent

To: Respondent:
Karri Veerababu, S/o. Nookaraju, 40 years, Lorry Driver, 5-118, Tirumali (V), Yeleswaram (M)

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను, తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై కేసు వాయిదా ది.21-08-2024 అయి ఉన్నది. అట్టి తేదీన మీరు హాజరుకానిచో, మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
A.V.Ch.S.S.MURTHY,
A.SATYAVATHI,
A.SIDHVI RAMANA KASHYAP
Advocates, D.No.67-3-13A
Kamalveer Backside, 2nd Street,
Ashok Nagar, Kakinada-3
Cell: 9848338335, 7095008682

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 202/2019

Between
బత్తుల సునీత ...వాది
మరియు
జ్యోతుల సీతారామస్వామి
మరియు ఇతరులు ...ప్రతివాదులు
వీరిలో 6వ ప్రతివాది
జ్యోతుల వీరనాగ వైష్ణవి, D/o సీతారామస్వామి, హిందూ, 21 సంవత్సరాలు, వాకతిప్ప గ్రామం, యు.కొత్తపల్లి మండలం, కాకినాడ, జిల్లా, పిఠాపురం JCJC Limits

పై నెంబరుగల దావాలో వాది గారికి 1వ ప్రతివాది నుండి రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయబడిన దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు. ఈ దావాలో శ్రీ కోర్టు వారు మీకు పలు మార్లు నోటీసులు జారీచేసినను మీరు తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నందున ఈ దావాలో శ్రీ కోర్టు వారు మీకు పత్రిక ద్వారా నోటీసు ప్రచురించుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై దావాలో శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనిచో మీరు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది. పై దావా ది.22-08-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వేయబడి వున్నది. కావున ఆ తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరుకావలెను. మీ పక్ష ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పై దావా పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.V.S.R.మూర్తి, అడ్వకేట్
పిఠాపురం డోర్ నెం. 4-2-133,
ది.8-8-24 వెస్ట్ సాంక్ రోడ్, పిఠాపురం-533450
సెల్: 9848006149, 9989797153

మహారాజ శ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో
O.S. No. 138 / 2022

Between:
Gokavarapu Krishna Murthy ....వాది
And
Nadimpalli Lakshmi Devi ....ప్రతివాది

To
Nadimpalli Lakshmi Devi
W/o Nagendra Kumar Raju
C/o Datla Venkata Raju,
Beside Vysya Kalyana Mandapam
Nr.High School, Muramalla village
I.Polavaram Mandal,MMD.Jr.C.J

ఈ పై నెంబర్ దావాను వాది మీ పై మీరు చెల్లించవలసిన ప్రామిసరీ నోటు బాకీ అసలు పాయిదాలు వసూలు నిమిత్తం పై కోర్టు దాఖలు చేసియున్నారు. దావాతో పాటు I.A. No 489 / 2022 అను పిటిషన్ ను మీ ఆస్తిని జప్తు చేయించమని మున్ముందు పరిహారముకు కోరుచూ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు దావా లోను, I.A. No 489 / 2022 లోను మీకు సమన్సు నిమిత్తం, నోటీసులు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా 20-08-2024 వ తేదీ అయి ఉన్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను, అట్లు కాని యెడల మీ పరోక్షమందు తీర్మానం పొందబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
ముమ్మిడివరం. అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.10-08-2024 9440041751, 9440528135

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
డోర్ నెం. 75-6-38, విజిలెన్స్ కార్యాలయం ఎదురుగా, ప్రకాష్‌నగర్, రాజమండ్రి-533103, ఫోన్: 0883-2474781, 7625079208.
E-mail: rajahmundry@canfinhomes.com, CIN No.L85110KA1987PLC008699.

అనుబంధం - IV- A - రూల్ 9(1) ప్రకారం

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) నిబంధనలతో చదువుకొని సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం క్రింద రూలు 9(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూర్డ్ రుణదాత వద్ద తనఖా ఉంచిన దిగువ వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉన్నది అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది. రుణగ్రహీత/లు శ్రీ: వి.వెంకట రత్నం, శ్రీమతి వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), హామీదారు: శ్రీ కుంచె వెంకటేశ్వర్లు బకాయిలు ది.12-08-2024 నాటికి రూ.39,73,618/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల డెబ్బైమూడు వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ రుణదాత కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కి తనఖా ఉంచిన ఆస్తిని ది.30-08-2024న "ఇ-వేలం" ద్వారా విక్రయించబడును. రిజర్వు ధర రూ.30,00,000/- (అక్షరాల ముప్పై లక్షల రూపాయలు మాత్రమే), ఇ.ఎం.డి. రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రమే).

స్థిరాస్తి వివరములు :

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ (ఎస్), కాతేరు గ్రామ పంచాయితీ, కాతేరు (గ్రామం), గోశాల దగ్గర, డి.నెం.3-358, ప్లాట్ నెం. 9, ఆర్.ఎస్.నెం. 248/6లో 150 చ॥గజాల విస్తీర్ణం గల స్థలం మరియు అందులోని ఇల్లు, దీనికి హద్దులు: తూర్పు: ఈ ప్లాట్‌లో వి. వరలక్ష్మి ఇల్లు, దక్షిణం: ఆర్.ఎస్. నెం. 248/7 లో భూమి, పడమర: ప్లాట్ నెం. 8లో డి.నెం.3-358 గల జి.పెద్దారాజుగారి ఇల్లు, ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు. తెలిసిన బకాయిలు: ఏమిలేవు.

వేలమునకు సంబంధించిన పూర్తి నియమ నిబంధనల కొరకు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://www.canfinhomes.com/searchauction.aspx) సంప్రదించగలరు.
ఇ-వేలం సంస్థ పోర్టల్ : www.bankeauctionwizard.com
ప్రదేశం : రాజమండ్రి, తేది : 12-08-2024 సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్